# ప్రమాదవశాత్తు చెరువులో పడి యువతి మృతి

**బలగం టీవీ, గంభీరావుపేట**

చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి యువతి మృతి చెందిన విషాదకర ఘటన గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో లో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారెడ్డి పేట గ్రామానికి బంటు జ్యోతి (28) మంగళవారం మధ్యాహ్నం బట్టలు ఉతకడానికి చెరువు వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులోకి పడిపోవడంతో నీటిలో మునిగిపోయారు.గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆమెను బయటకు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఆమె మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



# సీసీ రోడ్డు భూమి పూజ చేసిన సర్పంచ్ నాగరాజు యాదవ్

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలో మాల కుల సంఘం పోచమ్మ గుడి ముందు మరియు గట్టు మల్లికార్జున స్వామి గుడికి మంగళవారం సర్పంచ్ చిర్రాం నాగరాజు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామానికి 10 లక్షల సిసి రోడ్లు మంజూరు అయినవని మరియు మహిళా సమైక్య భవనానికి 10 లక్షలు ఐకేపీ గోదాం కు 30 లక్షలు మంజూరయ్యాయని గ్రామ అభివృద్ధికి సహకరించిన మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య కి ఏఎంసీ చైర్మన్ సహారా బేగం గౌస్ కి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి . ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి రవాణా శాఖమాత్యులు పొన్నం ప్రభాకర్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి సతీష్ ,వార్డు మెంబర్లు పంతంగి సతీష్, ఉప్పుల ఎల్లారెడ్డి, సెక్రటరీ రమేష్ సంగం అధ్యక్షులు చీకట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రోడ్డ రామచంద్రం వంగ మల్లారెడ్డి, జక్కుల ప్రభాకర్, చీకట్ల నారాయణ, మరియు పంతంగి శోభన్, గుమ్మడి రామస్వామి, పంతంగి మల్లయ్య, చీకట్ల రామస్వామి, పులి దేవయ్య , , అనింగారి నాగరాజు, అనింగారి నితీష్, తిరుపతి కార్తీక్, మానక జలంధర్, పాతూరి వెంకట్ రాజిరెడ్డి, తిప్పర వేణి రాజయ్య తిప్పర వేణి బాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు,

# అనంతగిరి పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షుడిగా పల్లె మధుసూదన్ రెడ్డి


**బలగం, టీవీ ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షుడిగా పల్లె మధుసూదన్ రెడ్డి ఏక గ్రీవ ఎన్నిక అయ్యారు . ఈ సందర్భంగా పల్లె మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం తో సంస్థ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా నా ఎన్నికకు సహకరించి డై రెక్టర్లకు పాలఉత్పత్తి దారుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్య క్రమంలో అగ్రహారం మేనేజర్ జి రవీందర్ రూట్ సూపర్వైజర్లు సి హెచ్ వెంకట్ రాంరెడ్డి జి సతీష్ రెడ్డి పాలక వర్గ సభ్యులు పాల ఉత్పత్తి దారులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా షేక్ రియాజ్..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**



కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధిష్టానం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు షేక్ రియాజ్ ను నియమిస్తూ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఇర్ఫాన్ అలీ అధికారికంగా నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు షేక్ రియాజ్ మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, టిపిసిసి అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావు, మరియు రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇర్ఫాన్ అలీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ, పార్టీ తనకు అప్పగించిన ఈ పదవి తనపై బాధ్యతను మరింత పెంచిందని, రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కోసం కష్టపడతానని,అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**



ప్రస్తుత కాలంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి, తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ

పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడి సంపాదించిన సొమ్మును ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచడమే కాకుండా, పుస్తకాలు, యూనిఫాంలు మరియు రవాణా ఛార్జీల పేరుతో తల్లిదండ్రులపై మోయలేని భారాన్ని మోపుతున్నారని . ఈ దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, ఫీజుల పెంపు విషయంలో నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి పాఠశాల తమ ఫీజుల వివరాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని, పుస్తకాలు మరియు యూనిఫాంల కొనుగోలు విషయంలో పాఠశాలల బలవంతపు విధానాలను రద్దు చేయాలని అన్నారు . అలాగే పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రుల కమిటీలకు చట్టబద్ధమైన అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, విద్యను వ్యాపారంగా మార్చే మాఫియా ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు. "విద్య హక్కు -- వ్యాపారం కాదు" అని నినదిస్తూ, ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు.

# జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షుడిగా కత్తెరపాక శ్రీనివాస్

**బలగం టీవీ, బోయినిపల్లి:**



తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామానికి చెందిన ప్రముఖ ఉద్యమ కళాకారుడు కత్తెరపాక శ్రీనివాస్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దరువు అంజన్న, అనువోజు వెంకటేశం, నకిరేకంటి కిరణ్, ప్రతాప్ మరియు సలీమ్ ల చేతుల మీదుగా శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందుకున్నారు.

?ఈ సందర్భంగా కత్తెరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించానని అన్నారు . అయితే, గత ప్రభుత్వ హయాంలో సాంస్కృతిక సారథిలో ఉద్యోగం కల్పించడంలో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, కళాకారుడైన తనకు సాంస్కృతిక సారథిలో తగిన అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరారు.

?తెలంగాణ ఉద్యమ కళాకారుల సమస్యలపై తాను గతంలో అనేక పోరాటాలు చేశానని, తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కళాకారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతానని, సంఘం బలోపేతం కోసం పూర్తి అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో కళాకారులు మరియు శ్రీనివాస్ అభిమానులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేత

**అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం**

**బలగం టీవీ, బోయినిపల్లి;**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలానికి సంబంధించి కింద తెలపబడిన వివిధ గ్రామాలకు పలు అభివృద్ధి పనుల నిమిత్తం కొరకై 46.75 లక్షల రూపాయలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలను మంగళవారం రోజున అందజేశారు.బూరుగుపల్లి మున్నూరు కాపు సంఘ భవనం సమీపంలో బౌండరీ వాల్ నిర్మాణం కొరకు 4.75 రూపాయలు.బూరుగుపల్లి హనుమాన్ ఆలయం సమీపంలో పద్మశాలి భవనం నిర్మాణం కొరకు 4 లక్షల రూపాయలు. బోయినిపల్లి బీసీ కాలనీలో పద్మశాలి సంఘ భవనం నిర్మాణం కోసం 4 లక్షల రూపాయలు.బోయినిపల్లి జెడ్పీహెచ్ఎస్ సమీపంలో రాజక సంఘ భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు 4 లక్షల రూపాయలు.దుంద్రపల్లి కురుమ వాడలో కురుమ సంఘ భవనం నిర్మాణం కోసం 4 లక్షల రూపా యలు.కోరెం జెడ్పీహెచ్ఎస్ సమీపంలో రెడ్డి సంఘ భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు. కోరెం దోభీఘాట్ సమీపంలో రజక సంఘ భవనం నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు. నర్సింగాపూర్ ఎస్సీ కాలనీలో పి. ఎ.సి.ఎస్ ఎరువుల గోదాం నిర్మాణం 5 లక్షల రూపాయలు.రామన్నపేట పోచమ్మ ఆలయం సమీపంలో రెడ్డి సంఘ భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు. రామన్నపేట అంబేద్కర్ సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు విలాసాగర్ హనుమాన్ ఆలయం సమీపంలో పద్మశాలి భవనం నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు డ్రైవర్ మంచోడు ప్రెసిడెంట్ కాపీలను ఎమ్మెల్యే అందించారు

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి..




**-ఎస్పీ మహేష్ బి. గీతే**

**బలగం టీవీ, ఇల్లంతకుంట**

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించడమే పోలీసుల ప్రాథమిక బాధ్యతని, ఫిర్యాదుల విషయంలో ఎటువంటి జాప్యం చేయకూడదని ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు . మంగళవారం ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఎస్పీ ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని అన్నారు . ఈ తనిఖీలో రూరల్ సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు హామీలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**-త్వరలోనే కొత్త పెన్షన్లు**

**- పర్శ హన్మాండ్లు**

**బలగంటీవీ, గంభీరావుపేట :**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలలో ఐదు హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే విజయవంతంగా అమలు చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామంలో గౌరినేని చంద్రకళ, సుద్దాల మైసయ్య, కల్వకుంట్ల నర్సింగరావు అనే ముగ్గురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు రైతు రుణమాఫీ వంటి కీలక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోందని అన్నారు . ఆరవ హామీ అయిన కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియ కూడా పూర్తయ్యిందని, అతి త్వరలోనే లబ్ధిదారులకు పెన్షన్లు అందేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు .

బీద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక గొప్ప వరమని పేర్కొన్న హన్మాండ్లు, పేద ప్రజలు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని ప్రధాన ఆసుపత్రులలో 20 లక్షల రూపాయల వరకు మెరుగైన ఉచిత వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల రాజు, సింగల్ విండో డైరెక్టర్ గౌరినేని భగవంత రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తొండ్ల దేవేంద్ర నర్సింలు, నాయకులు బందెల బాలరాజు, గౌరినేని శ్రావణ్ రావు, పర్శ శ్రీనివాస్, బందెల భిక్షపతి, వేముల యాద గౌడ్, గౌరినేని నర్సింగా రావు, బందెల సంజీవ్, బూమలింగం, అక్షయ్, యోసెఫ్, వెంకట్రావ్, మహేష్, రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాల అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**బలగం టీవీ, బోయినిపల్లి:**

జిల్లాలోని రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని, ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ అన్నారు.బోయినిపల్లి మండలం రత్నంపేట లో జిల్లా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ

ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు అధిక ధరలకు విత్తనాలు, మందులను విక్రయిస్తూ దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించి, వ్యవసాయ మరియు విజిలెన్స్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకు తప్పనిసరిగా ఒరిజినల్ బిల్లులు అందేలా చూడాలని, ఈ విషయంలో అధికారులు దుకాణదారులను ఆదేశించాలని కోరారు.

?ముఖ్యంగా కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువులను అమ్ముతూ రైతులను మోసం చేసే వ్యాపారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను వేధించే ఫర్టిలైజర్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, సదరు దుకాణాలను సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చిన్న, సన్నకారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేలా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గొండా మురళి, గోండా కిషన్, రామంచ శ్రీను, రామంచ ప్రభాకర్, పర్లపల్లి అంజయ్య, మార మైసయ్య, అత్తన నరసయ్య తదితర రైతులు పాల్గొన్నారు

# వర్షాలు కూరవాలని పిల్లల కప్ప తల్లి ఆట

**బలగం, టీవీ ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో పిల్లలు వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సంతోషం గా ఉండాలని ఆకాంక్షిస్తూ కప్ప తల్లి ఆట ఆడారు. ఈ సందర్భంగా వారు ఒక్క కట్టెకు కప్ప ను కట్టి పసుపు కుంకుమ చల్లి గ్రామంలోని వాడ వాడ లా తిరుగుతూ గంతులు వేశారు. మహిళలు అట్టి కప్ప ను కట్టిన కట్టే కు బిందెలతో నీళ్లు పోసి వర్షాలు కురిసి పాడిపంటలు పచ్చదణంతో గ్రామాలు కళకళ లాడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు



